ఆన్‌లైన్ 'బండ' బడ..!

ఆన్‌లైన్‌లో వచ్చిన బండను చూపిస్తున్న మహేశ్వరి

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 9: ఓ మహిళ, తనకు కావాల్సిన సామగ్రి కోసం ఆన్‌లైన్‌లో డబ్బు చెల్లించి, దరఖాస్తు చేశారు. మూడు రోజుల తరువాత ఆమె ఇంటికి కవర్‌లో సామగ్రికి బదులుగా 'బండ రాయి' వచ్చింది. ఇల్లెందు 24 ఏరియాలో నివాస ముంటున్న జి.మహేశ్వరి, తనకు కావాల్సిన సామగ్రిని కొనేందుకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుని, రూ.500 చెల్లించారు. మూడు రోజుల తర్వాత సదరు ఆన్‌లైన్ సంస్థ నుంచి ఆమె ఇంటికి పెద్ద కవర్ వచ్చిది. దానిని తెరిచి చూసిన ఆమెకు.. నోట మాట రాలేదు. ముందుగా ఆశ్చర్యానికి, ఆ తర్వాత ఆగ్రహానికి లోనయ్యారు. ముందుగానే డబ్బు చెల్లించినందున ఆ బండరాయిని తిరిగి ఇచ్చేందుకు అవకాశం లేకపోయింది. 'రూ.500 చెల్లించి, బండ రాయిని తెచ్చుకున్నట్లయింది నా పరిస్థితి. ఈ ఆన్‌లైన్ 'బండ' బడ..!' అంటూ, సదరు సంస్థను తిట్టిపోశారు. పనిలో పనిగా, ఆ సంస్థను గుడ్డిగా నమ్మిన తనను తాను కూడా తిట్టుకున్నారు..!!

నిబద్ధత కలిగిన అధికారి సీఎండీ

మణుగూరు టౌన్, డిసెంబర్ 9: కార్మిక సంక్షేమం, సంస్థ ప్రగతి కోసం నిరంతరం నిస్వార్థంగా పనిచేసే నిబద్ధత కలిగిన అధికారి సీఎండీ బలరాం అని ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు నాగెల్లి అన్నారు. గత ఏడాది ఏప్రిల్ 1 తర్వాత సింగరేణిలో ఉద్యోగ విరమణ పొందిన సుమారు 2035 కార్మికులకు 33 కోట్లు లాభాల వాటా ఈ నెల 12న పంపిణీ చేయనున్నట్లు సీఎండీ ఆదేశాలు ఇవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్సీ హాస్టల్‌ను తనిఖీ చేసిన తహసీల్దార్

విద్యార్థులతో కలిసి అల్పాహారం చేస్తున్న తహసీల్దార్

దుమ్ముగూడెం, డిసెంబర్ 9: దుమ్ముగూడెంలోని ఎస్సీ వసతి గృహాన్ని జిల్లా తహసీల్దార్ అశోక్‌కుమార్ సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతిగృహంలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. వసతి గృహంలోని స్టోర్‌రూమ్, కిచెన్, డార్మెటరీలు పరిశీలించి పెయింటింగ్‌తో పాటు మెస్‌డోర్లు, కిటికీలు, వెంటిలేటర్లను ఏర్పాటు చేయించేందుకు వార్డెన్‌కు మరమ్మతుల నిమిత్తం రూ.20వేలు అందజేశారు. చలికి తట్టుకునేందుకు విద్యార్థులకు స్వెట్టర్లు పంపిణీ చేశారు. అనంతరం వారితో కలిసి అల్పాహారం చేశారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టుకు ఖండన

దమ్మపేట, డిసెంబర్ 9: అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ప్రభుత్వం అడ్డుకోవడం అప్రజాస్వామికమని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ అరెస్టులను ఆయన తీవ్రంగా ఖండించారు.

ఆశ వర్కర్ల ముందస్తు అరెస్ట్

పోలీసులు అరెస్ట్ చేసిన ఆశా వర్కర్లు

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 9: తమ సమస్యలను తీర్చాలన్న డిమాండుతో ఆశా వర్కర్లు మంగళవారం 'చలో హైదరాబాద్' చేపట్టారు. ఈ నేపథ్యంలో, జిల్లావ్యాప్తంగా హైదరాబాద్‌కు బయల్దేరుతున్న ఆశ వర్కర్లను పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్ట్ చేశారు. వీరి సంఖ్య సుమారు వంద వరకు ఉంటుంది.

జిల్లాకు సీతారామ సాగునీరు ఇవ్వాలి

ఏపీవోకు వినతిపత్రం ఇస్తున్న సేవాలాల్ సేన బాధ్యులు

భద్రాచలం, డిసెంబర్ 9: సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఈ నెల 7న ఇల్లెందులో చేపట్టిన పాదయాత్ర సోమవారం భద్రాచలానికి చేరుకుంది. ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర నాయకుడు బానోతు హుస్సేన్‌నాయక్ మాట్లాడుతూ.. సీతారామ ప్రాజెక్టు ద్వారా గిరిజన రైతులతో పాటు ఇల్లెందు నియోజకవర్గ ప్రజలందరికీ సాగు, తాగునీరు అందేలా కేసీఆర్ ప్రభుత్వం సీతారామను నిర్మించిందన్నారు. సాగునీటిని ఈ ప్రాంత గిరిజనులు, రైతులకు అందేలా కృషి చేయాలని తెలిపారు. భద్రాచలానికి పాదయాత్ర చేరుకోవడంతో ఐటీడీఏ ఏపీవో డేవిడ్‌రాజ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338976-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నల్ల బెల్లం, నాటు సారా పట్టివేత

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 9: అక్రమంగా నిల్వ ఉంచిన నల్ల బెల్లాన్ని ఎక్సైజ్ అధికారులు సోమవారం స్వాధీనపర్చుకుని, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఎక్సైజ్ సీఐ రామ్‌ప్రసాద్ తెలిపిన వివరాలు.. మండలంలోని ముకుందాపురంలోని మాసబత్తిని నర్సయ్య ఇంట్లో నల్లబెల్లం ఉందన్న సమాచారంతో ఎక్సైజ్ పోలీసులు సోమవారం తనిఖీ చేశారు. 100 కేజీల నల్ల బెల్లంతోపాటు ఐదు కేజీల పటిక, ఐదు లీటర్ల నాటు స్వాధీనపర్చుకున్నారు. నర్సయ్యపై కేసు నమోదు చేశారు. ఎస్సై అచ్చారావు,రవిబాబు, యాకూబ్ పాషా, బాబా, మల్లికార్జున్, నర్సింహాచారి, తులశ్య, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైనా సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

డిగ్రీ కాలేజీలో సకల సౌకర్యాలతో విద్యాబోధన

న్యాక్ బృందానికి వివరించిన ఐటీడీఏ పీవో

మణుగూరు టౌన్, డిసెంబర్ 9: తెలగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు సకల సౌకర్యాలతో విద్యాబోధన అందిస్తున్నామని ఐటీడీఏ పీవో రాహుల్ న్యాక్ బృందానికి తెలిపారు. సోమవారం మణుగూరు మిట్టగూడెం గిరిజన సంక్షేమ బాలుర డిగ్రీ కాలేజీలో పర్యటనకు వచ్చిన న్యాక్ బృందాన్ని ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. కళాశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలను వివరించారు. విద్యార్థులకు చక్కటి మెనూతో పాటు నిష్ణాతులైన ఫ్యాకల్టీలతో విద్యాబోధన, ల్యాబోరేటరీ సౌకర్యం, కంప్యూటర్ శిక్షణ, సమయానుకూలంగా ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు, విశాలమైన ఆటస్థలం, సైన్స్ ల్యాబ్ ఉన్నాయన్నారు. అనంతరం న్యాక్ బృందం చైర్మన్ ఎల్లప్ప మునిరాజ్ మాట్లాడుతూ.. డిగ్రీ కాలేజీ ఏర్పడిన నాటి నుంచి ఐదేళ్ల కాలంలో కాలేజీలో చదువుతున్న విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి, పూర్వ విద్యార్థుల విద్యా పరంగా నైపుణ్యాలు, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల స్థాయి సామర్థ్యాలు క్షుణ్ణంగా పరిశీలించి కేంద్రానికి నివేదికలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో న్యాక్ బృందం కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ లాల్రిన్ తుంగ, ప్రిన్సిపాల్ దిలీప్ సేథ్, ఆర్సీవో గురుకులం నాగార్జునరావు, ప్రిన్సిపాల్ స్వప్న ఆకోజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

న్యాక్ బృందంతో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో

సింగరేణిలో రక్షణ పక్షోత్సవాలు ప్రారంభం

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 9: సింగరేణి ఏరియా ఉద్యోగులు రక్షణ సూత్రాలు పాటిస్తూ బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలని జేకే 5 ఓసీ ఏజెంట్ కృష్ణమోహన్ కోరారు. జేకే 5 ఓసీలో 55వ వార్షిక రక్షణ పక్షోత్సవాలను సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 9 నుంచి 21 వరకు భద్రత పక్షోత్సవాలు జరుగుతున్నాయన్నారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలో జేకే 5 ఓసీ సరికొత్త రికార్డులను సృష్టిస్తూ ముందుకు సాగుతోందన్నారు. ఈ సంవత్సరం ఒక్క ప్రమాదం కూడా జరగలేదన్నారు. ఉత్పత్తిలో ఏరియా స్థాయి ప్రథమ స్థానం సాధించిందన్నారు. ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. గని అదనపు మేనేజర్ శివ, ప్రాజెక్ట్ ఇంజినీర్ చిన్నయ్య పాల్గొన్నారు.

ఎంవీటీసీ సందర్శన

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 9: రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా ఇల్లెందు ఏరియాలోని ఎంవీటీసీని రక్షణ తనిఖీ బృందం కన్వీనర్ జీవీ కోటిరెడ్డి సోమవారం సందర్శించారు. డీజీఎంలు విజయసింగ్, సంబంధమ్, ఇల్లెందు ఎస్‌వోటు జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జ్ అంజిరెడ్డి, ఓవర్‌మెన్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వారోత్సవాలు నిర్వహిస్తున్న సింగరేణి అధికారులు

డబుల్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక అవినీతిమయం

భద్రాచలం, డిసెంబర్ 9: డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం నాసిరకంగా ఉందని.. నిర్మాణాలు పూర్తి కాకుండానే హడావుడిగా అధికారులు పంపిణీకి సిద్ధం చేయడం సరైందికాదని, గ్రామసభ ద్వారా నిజమైన లబ్ధిదారులను గుర్తించి డబుల్ ఇండ్ల కేటాయింపు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏఎంసీ కాలనీలో డబుల్ బెడ్‌రూం ఇళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామసభ పెట్టి లబ్ధిదారులను ఎంపిక పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్లలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై సీపీఎం ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గడ్డం స్వామి, సున్నం గంగ, ఎర్రంశెట్టి వెంకట రామారావు, పారెల్లి సంతోష్‌కుమార్, ఉస్తెల జ్యోతి, కుంజా శ్రీనివాస్, నాగరాజు, ధనికొండ రాఘవయ్య, అజయ్‌కుమార్, చాట్ల శ్రీనివాస్, కార్యదర్శి సతీష్‌బాబు, మడెం లక్ష్మి, కుంజా విజయ, సున్నం ప్రవీణ్, సాగరిక పాల్గొన్నారు.

ఇళ్లను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

కేజీబీవీ కార్మికుల నిరసన

చంద్రుగొండ, డిసెంబర్ 9: తమ సర్వీస్ క్రమబద్ధీకరణను, సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న ఆవేదనతో స్థానిక కేజీబీవీ కార్మికులు సోమవారం వసతి గృహం వద్ద ఇఫ్టూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నాయకులు ఎస్‌కె.ఉమర్, వరికూటి వెంకట్రావ్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఉద్యోగులు, నాయకులు

ముగిసిన ఈజీఎస్ ఓపెన్ ఫోరం

దమ్మపేట రూరల్, డిసెంబర్ 9: ఈజీఎస్ ఓపెన్ ఫోరం సోమవారం దమ్మపేటలోని స్త్రీ శక్తి భవన ప్రాంగణంలో ముగిసింది. దుర్వినియోగమైన రూ.22,506ను తిరిగి రాబట్టాలని ఏపీడీ రవి ఆదేశించారు. ఎంపీడీవో రవీంద్రరెడ్డి, ఏపీవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల ధర్నా

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 9: తమకు కనీస వేతనంగా రూ.26వేలు ఇవ్వాలన్న డిమాండుతో పంచాయతీ కార్మికులు సోమవారం తెలంగాణ ప్రగతిశీల పంచాయతీ వర్కర్స్ యూనియన్(ఇఫ్టూ) ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఎంపీడీవో ధన్‌సింగ్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు తోడేటి నాగేశ్వరరావు, యూనియన్ జిల్లా అధ్యక్షుడు జటంగి వెంకన్న, నాయకులు కొక్కు సారంగపాణి, నరాటి వెంకటేశ్వర్లు, భీములు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ గదుల కిరాయి ఖరారు

ఇల్లెందు, డిసెంబర్ 9: ఇల్లెందులోని మోడల్ మార్కెట్‌లో గదుల కిరాయిని మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఖరారు చేసింది. చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో సోమవారం సమావేశం జరిగింది. ఆరు తీర్మానాలను ఆమోదించింది. మోడల్ మార్కెట్‌లోని గదులను కింది ఫ్లోర్‌లో రూ.2000కు, పై ఫ్లోర్‌లో రూ.1500కు కిరాయి నిర్ణయించింది. ఎల్‌కేఎం రోడ్‌లోని మున్సిపల్ కాంప్లెక్స్‌ను టెండర్ ద్వారా కిరాయికి ఇవ్వాలని తీర్మానించింది. కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్, అంకుషావలి, మురళి పాల్గొన్నారు.

లంబాడా హక్కుల పోరాట సంఘం మండల అధ్యక్షుడిగా ప్రేమ్‌కుమార్

బూర్గంపహాడ్, డిసెంబర్ 9: లంబాడా హక్కుల పోరాట సంఘం మండల అధ్యక్షుడిగా తేజావత్ ప్రేమ్‌కుమార్ సోమవారం ఎన్నికయ్యారు. ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి భీమా నాయక్ తేజావత్ నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లంబాడా హక్కుల పోరాట సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కబ్జా స్థలం పరిశీలన

కొత్తగూడెం అర్బన్, డిసెంబర్ 9: ఆర్టీసీ స్థలాన్ని ఓ వ్యక్తి కబ్జా చేసి షెడ్డు నిర్మాణం చేపట్టాడు. ఈ సమాచారంతో ఆ స్థలాన్ని, అక్కడి నిర్మాణాన్ని ఆర్టీసీ డీఎం దేవేందర్ గౌడ్, అధికారులు సోమవారం పరిశీలించారు. కబ్జాదారుడిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మండల స్థాయి ప్రతిభా పోటీలు

బూర్గంపహాడ్, డిసెంబర్ 9: తెలంగాణ బయాలాజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం బూర్గంపహాడ్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో విద్యార్థులకు ప్రతిభా పోటీలు నిర్వహించారు. పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రవీంద్ర ప్రశ్నాపత్రాలను విద్యార్థులకు అందజేశారు. సారపాక పాఠశాలకు చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయులు బి.లక్ష్మణ్ మండలంలో వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొనగా ఇన్విజిలేటర్‌గా వ్యవహరించారు. ఈ ప్రతిభా పోటీల్లో మండల స్థాయి విజేతలు 18న జరిగే జిల్లా స్థాయి పోటీలకు హాజరవుతారని తెలిపారు.

'అదనపు పనులు కేటాయించొద్దు'

పాల్వంచ, డిసెంబర్ 9: ఇతర శాఖల పనులను తమకు కేటాయించొద్దని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు సోమవారం ఎంపీడీవోకు వినతిపత్రం ఇచ్చారు. అదనపు పనుల కారణంగా తాము శారీరకంగా, మానసికంగా తీవ్ర ఒత్తడికి లోనవుతున్నట్లు వివరించారు.

రేపటి నుంచి సీఎం కప్ పోటీలు

అశ్వారావుపేట, నవంబర్ 9: మండల స్థాయి సీఎం కప్ క్రీడాపోటీలు ఈ నెల 11, 12 తేదీల్లో జరుగుతాయని ఎంఈవో ప్రసాదరావు, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. వీటి నిర్వహణపై వారు సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.పీడీ సున్నం రామారావు, పీఈటీలు పాల్గొన్నారు.

సమగ్ర వేతన చట్టం చేయాలి

ఇల్లెందు, డిసెంబర్ 9: హమాలీలకు సమగ్ర వేతన చట్టం చేయాలని టీయుసీఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రగతిశీల హమాలీ, మిల్ వర్కర్స్ ఫెడరేషన్(టీయూసీఐ) సర్వసభ్య సమావేశం సోమవారం ఇల్లెందులో జరిగింది. రైస్ మిల్ కార్మికుల వేతన ఒప్పందం గడువు ముగిసినందున కొత్తది చేయాలన్నారు. నాయకుడు నరేష్ పాల్గొన్నారు.

ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్‌వైజర్‌పై ఫిర్యాదు

రామవరం, డిసెంబర్ 9: సింగరేణి సీఎండీ బలరాంపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్‌వైజర్ సుంకరి శ్రీనివాస్‌పై ఏరియా జీఎం శాలెంరాజుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు సోమవారం ఫిర్యాదు చేశారు. శ్రీనివాస్‌ను విధుల నుంచి తొలగించాలని కోరారు.

మల్టీ డిపార్ట్‌మెంట్ టీం నిర్వహణపై సమీక్ష

రామవరం, డిసెంబర్ 9: మల్టీ డిపార్ట్‌మెంట్ టీం నిర్వహణపై సింగరేణి కొత్తగూడెం ఏరియా అధికారులు, యూనియన్ ప్రతినిధులతో ఏరియా జీఎం శాలెంరాజు సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల 10 నుంచి 14వ తేదీ వరకు అవగాహన సమావేశాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

అవినీతి నిర్మూలన దినోత్సవం

పాల్వంచ, డిసెంబర్ 9: పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో సోమవారం అంతర్జాతీయ అవినీతి నిర్మూలన దినోత్సవం జరిగింది. వైస్ ప్రిన్సిపాల్ మాధవి, అధ్యాపకులు శ్రీదేవి, కోటగిరి రాంబాబు, హారిక, నరేష్, శివ, నాగేంద్రబాబు, ధర్మారావు, వేణు, బాల పాల్గొన్నారు.

'మైనార్టీ' ప్రధాన కార్యదర్శిగా ముంతాజ్ ఆలీ

పాల్వంచ, డిసెంబర్ 9: తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పాల్వంచకు చెందిన మహ్మద్ ముంతాజ్ ఆలీని సోమవారం జరిగిన సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఆయన ప్రస్తుతం టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు.

గిరిజనుల దీక్షకు మద్దతు

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 9: అటవీ భూముల్లో తాము వేసుకున్న గుడిసెలను అధికారులు తొలగించడాన్ని, వేధించడాన్ని నిరసిస్తూ మండలంలోని ఎర్రగుంటపల్లి గిరిజనులు 26 రోజులుగా రిలే దీక్ష చేస్తున్నారు. వీరికి సీపీఐ-ఎంఎల్(మాస్‌లైన్) నాయకులు కెచ్చల రంగారెడ్డి, గోకినపల్లి ప్రభాకర్, భాస్కర్, బుచ్చిరాజు, అర్జున్, వెంకటేష్ సోమవారం మద్దతు తెలిపారు.

నేటి నుంచి సీఎం కప్ క్రీడాపోటీలు

టేకులపల్లి, డిసెంబర్ 9: సీఎం కప్ మండల స్థాయి క్రీడాపోటీలను ఈ నెల 10,11,12 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రవీంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలను జిల్లా స్థాయి పోటీలకు పంపనున్నట్లు పేర్కొన్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన

టేకులపల్లి, డిసెంబర్ 9: క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని మండలంలోని బిల్లు తండా, జెండాల తండా, రామకృష్ణాపురం, కొత్తతండా గ్రామాల్లో పీహెచ్‌సీ డాక్టర్ దినేష్ సోమవారం నిర్వహించారు. వైద్య సిబ్బంది వజ్జా పార్వతి,చంద్రకళ, శంకర్, వెంకటేశ్వర్లు, హారిక, నరేష్ పాల్గొన్నారు.

నేడు శాంతియుత నిరసనలు: రేగా

మణుగూరు టౌన్, డిసెంబర్ 9: తెలంగాణ తల్లి పేరిట కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన రేవంత్ సర్కారు.. రాష్ట్రానికి పెద్ద అపచారం చేసిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు విమర్శించారు. తెలంగాణ తల్లి రూపును మార్చినందుకు వ్యతిరేకంగా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా వ్యాప్తంగా శాంతియుత నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ తల్లికి కాంగ్రెస్ చేసిన అపచారాన్ని తొలగించేందుకు రాష్ట్రంలో ఉన్న అన్ని తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకాలు, పంచామృతాభిషేకాలు చేయనున్నట్లు వివరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపులో భాగంగా చేపట్టే కార్యక్రమాల్లో ఉద్యమకారులు, బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, డిసెంబర్ 8: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు హైదరాబాద్‌కు చెందిన భక్తులు రూ.30 లక్షలతో తయారు చేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామివారికి ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి బేడా మండపంలో నిత్యకల్యాణాన్ని జరిపారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్

పాల్వంచ, డిసెంబర్ 9: పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కాలేజీ స్వర్ణోత్సవం ఈ నెల 22న జరగనుంది. ఈ కార్యక్రమ ప్రచార వాల్ పోస్టర్‌ను ఐడీవోసీలో సోమవారం అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఆవిష్కరించారు. జిల్లా ఇంటర్ విద్యాధికారి వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ శంకర్, ఈ కళాశాల పూర్వ విద్యార్థి, టీపీవో సంజీవరావు పాల్గొన్నారు.

జడ్పీ సీఈవోకు సన్మానం

జడ్పీ సీఈవోను సన్మానిస్తున్న అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ): జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి(సీఈవో)గా బి.నాగలక్ష్మి ఇటీవల విధుల్లో చేరారు. ఆమెను అధికారులు, ఉద్యోగులు సోమవారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ సీఈవో చంద్రశేఖర్, జిల్లా పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లవరపు రాజేష్, నాయకులు టి.అంకుబాబు, తాళ్లూరి రవి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమీకృత గురుకులం ఏర్పాటుకు వినతి

వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 9: అనువైన ప్రదేశంలోనే సమీకృత గురుకుల విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు సోమవారం తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ కోట రవికుమార్‌కు వినతి పత్రం ఇచ్చారు. సిలివేరి సత్యనారాయణ, అజ్మీర భావ్‌సింగ్, అబ్దుల్ నబి, సురేష్ నాయక్, భూక్యా హుస్సేన్, బోడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మొక్కలు నాటుతున్న పూర్వ విద్యార్థులు

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 9: మండలంలోని ముకుందాపురం చల్లసముద్రం హైస్కూల్ 2000-2001 బ్యాచ్ పదోతరగతి విద్యార్థుల సమ్మేళనం సోమవారం జరిగింది. ఇన్నేళ్ల తర్వాత కలుసుకున్న ఆ సహాధ్యాయులు తమ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సమ్మేళనం జ్ఞాపికగా స్కూల్ ప్రిన్సిపాల్ కల్పనకు వాలీబాల్ కిట్ ఇచ్చారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

వాహనాల తనిఖీ

పర్ణశాల, డిసెంబర్ 9: మావోయిస్టులు సోమవారం బంద్ ప్రకటించడంతో దుమ్ముగూడెం సీఐ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో బండ్రేవు గ్రామం వద్ద విస్తృతంగా వాహనాలు తనిఖీ చేపట్టారు., ప్రధాన రహదారిపై వచ్చి పోయే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సీఆర్పీఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలి

భద్రాచలం, డిసెంబర్ 9: అర్హులైన పేదలందరినీ గుర్తించి డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని మహజన మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు.

నవోదయ ఏర్పాటుకు ఐక్య పోరాటాలకు సిద్ధం

అశ్వాపురం, డిసెంబర్ 9: నవోదయ స్కూల్ మండలంలో గత ప్రభుత్వం ప్రతిపాదించిన విధంగా బీజీ కొత్తూరులో ఏర్పాటు చేయాలని, వేరే ప్రాంతానికి తరలిస్తే సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఐక్య పోరాటాలకు సిద్ధమవుతామని సీపీఎం మండల కమిటీ సభ్యులు దండి రాములు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నవోదయ స్కూల్ కోసం బీజీ కొత్తూరులో 30 ఎకరాల భూమిని కేటాయించడమే కాకుండా రూ.1.50కోట్లతో బీటీ రోడ్డు మంజూరు చేశారని, వెంటనే నవోదయ పాఠశాల పనులు ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మండల సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

భజన మందిరం ఈవోకు అవార్డు

ఆహ్వాన పత్రిక అందుకుంటున్న ఈవో

కొత్తగూడెం అర్బన్, డిసెంబర్ 9: కొత్తగూడెంలోని పాండురంగ భజన మందిరం గ్రేడ్-1 ఈవో సులోచనకు అవార్డును బహుజన సాహిత్య అకాడమీ ప్రకటించింది. ఈ నెల 15న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును ఆమె అందుకుంటారు.

హాస్టల్ విద్యార్థుల ధర్నా

కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 9: తమ పాకెట్ మనీ ఇవ్వాలన్న డిమాండుతో ఎస్సీ హాస్టళ్ల విద్యార్థులు కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి-యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ తదితరులు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు.